విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 20, ఏప్రిల్ -2025 4 పేజీలు

క్రీడా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాల క్రీడా దినోత్సవం వేడుకలు శనివారం సాయంత్రం కళాశాల ఆవరణలోని శంకరన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమానికి కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. జవహర్ భారతిలోని విద్యార్థి జాతీయస్థాయి క్రీడాకారుడిగా రాణించడానికి కావలసిన అన్ని సదుపాయాలు, వసతులు, ప్రోత్సాహక వాతావరణం కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కళాశాల పూర్వ విద్యార్థి డా. నూకసాని బాలాజీ ప్రసంగిస్తూ జవహర్ భారతి, విశ్వోదయ ఆశయాలను, ఆదర్శాలను అందిపుచ్చుకొని గొప్ప లక్షణాలను అన్వయించుకుందున్నారు. జీవితంలో ఎది గానని, జీవనయానం సాగిస్తున్నానని విద్యార్థులకు తెలియజేశారు. క్రీడా విద్యార్థులు ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని అందరూ ఈ అవకాశాలను ఉపయోగించుకుని గొప్ప,గొప్ప క్రీడాకారులుగా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు జవహర్ భారతి డిగ్రీ కళాశాల స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్ మాల్యాద్రి ప్రసంగిస్తూ, జవహర్ భారతి కళాశాల క్రీడలకు పుట్టినిల్లు అని తెలియజేశారు. కో-కర్రీ కూలర్ పోటీలనందు విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ హెడ్ డా. వి. ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

స్వచ్ఛమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : స్వచ్ఛమైన మనసుతో స్వచ్ఛమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నదని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో దాదాపు 5000మందివిద్యార్థిని విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలతో నెల్లూరు నగరంలోని వి ఆర్ సి సెంటర్ నుండి నర్తకి సెంటర్ వరకు భారీ స్వచ్ఛతా ర్యాలీ నిర్వహించారు."ఈ - వేస్ట్ దహనం కాదు నిర్వహణ కావాలి, ప్లాస్టిక్ వాడకం తగ్గించండి,ఈ-%శ్రీ%వేస్ట్ ను మిగతా చెత్తతో కలప వద్దు, వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి - ప్రకృతిని రక్షించండి " వంటి నినాదాలతో విద్యార్థులు కదం తొక్కారు. వేలాదిగా హాజరైన విద్యార్థులు, ఇతరులతో మంత్రి నారాయణ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. నెల్లూరు నగరపాలక సంస్థకు కేటాయించిన రోడ్లను శుభ్రం చేసే యంత్రాలను మంత్రి ప్రారంభించారు.తొలుత మంత్రి నారాయణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డిలతో కలసి అల్లిపురంలోని డంపింగ్ యార్డ్ వద్ద బయో మైనింగ్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం ఏడవ డివిజన్‌లోని బి వి యస్ పాఠశాల వద్ద ఇ - వ్యర్థాల కలెక్షన్ సెంటర్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. స్వచ్ఛతా ర్యాలీ ముగింపు సందర్భంగా నర్తకి సెంటర్ లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర గురించి కళాశాల విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడించి ఉత్సాహపరిచారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ మన మనసు, ఇల్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉన్నప్పుడే స్వచ్ఛాంధ్ర సాధ్యపడుతుందన్నారు. స్వచ్ఛాంధ్ర గురించి ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగించేందుకు ముఖ్యమంత్రి నుండి స్థానిక కార్పొరేటర్ వరకు అందరూ విధిగా ప్రతి నెలా మూడవ శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుత ఏప్రిల్ నెలలో ఇ - వ్యర్థాల రీసైక్లింగ్ అనే థీమ్‌తో స్వచ్ఛతా దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో, ఇళ్లలో పేరుకుపోయిన పాత టీవీలు, కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను స్థానికంగా ఏర్పాటుచేసిన కలెక్షన్ సెంటర్లలో అందజేయాలన్నారు.వాటిని రీసైకిల్ చేసి పలు ఉత్పత్తులను తయారు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇ-వ్యర్థాలను సక్రమంగా నిర్వహించక పోతే పర్యావరణ సమ తుల్యత దెబ్బతింటుందన్నారు. గత ప్రభుత్వం అప్పులతో పాటు 85 లక్షల టన్నుల చెత్తను సైతం అందించిందని, ముఖ్యమంత్రి ఆకాంక్షల మేరకు రాబోవు అక్టోబర్ 2 నాటికి రాష్ట్రం లోని చెత్తను పూర్తి స్థాయిలో తీసివేస్తామన్నారు. ఇందుకు ప్రజలందరి సంపూర్ణ సహకారం అవసరమన్నారు. రాష్ట్రంలోని123 మున్సిపాలిటీలకు అధునాతన యంత్రాలను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా అమృత్ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి త్రాగు నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే మున్సిపాలిటీలు, పంచాయతీల్లో చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ చైర్మన్

2

అంగరంగ వైభవంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఉప్పొంగిన అభిమానం...తరలివచ్చిన అభిమానఘనం

- ఒకేరోజు 1260 యూనిట్ల బ్లడ్ సేకరణతో రికార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పేద ప్రజల ఆరాధ్య దైవం, సేవామూర్తి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవం జిల్లా వ్యాప్తంగా ఒక పండుగ వాతావరణంలో అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా రక్తదానం దిగ్విజయంగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత విపిఆర్ కోసం రక్తదానం చేసేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గం నుంచి భారీస్థాయిలో నాయకులు, కార్యకర్తలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలోస్వచ్ఛందంగాపాలుపంచుకున్నారు. అభిమాన నాయకుడి పుట్టిన రోజు చిరకాలం గుర్తుండిపోయేలా చేశారు.

ఒకే రోజు 1260 యూనిట్ల రక్తం సేకరణ

ఈ రక్తదాన శిబిరంలో ప్రముఖ రెడ్‌క్రాస్ సొసైటీ, ప్రభుత్వ సర్వజనాసుపత్రి, నోవా బ్లడ్ బ్యాంక్, నారాయణ హాస్పిటల్స్ ఈ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.
ఎంపీ వేమిరెడ్డిపై ఉన్న అభిమానంతో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత.. మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. దాదాపు ఒకరోజే 1260 యూనిట్ల రక్తం సేకరించారు. జిల్లాలో ఇదో రికార్డు. గత రికార్డులను బద్దలు చేస్తూ ఒక జాతరను తలపిస్తూ ఈ మెగా

2

భక్తులకు మెరుగైన వసతులు కల్పించండి

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సేవలో ఇంటూరి, సోమిరెడ్డి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం :వలేటివారిపాలెం మండలం మాలకొండ గ్రామంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారిని కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు.ముందుగా ఆలయ వేద పండితులు, అధికారులు ఇంటూరి నాగేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఇంటూరి నాగేశ్వరరావు కి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గోశాలను, అన్నప్రసాదం క్షేత్రాన్ని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. భక్తులకు అందుతున్న సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప కమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె వి.సాగర్ బాబు, వలేటివారిపాలెం ఎస్ఐ మరిడి నాయుడు, కందుకూరు రూరల్ ఎస్ఐ బాలు మహేంద్రనాయక్, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం,జలదంకి మండలపార్టీ అధ్యక్షులు, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులిగుంట మధు మోహన్ రెడ్డి, మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,పార్టీ నాయకులు కాకుమాని హర్ష ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ నరసింహం,మన్నం మాదవరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలి

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్

భారతదేశ లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి వక్ఫ్ చట్ట సవరణ విరుద్ధం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వివిధ రాజకీయ పక్షాలు ప్రజా సంఘాలు ప్రముఖులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీ శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్,సిపిఐసీనియర్ నాయకులు వి.రామరాజు సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, కాంగ్రెస్ నెల్లూరు సిటీ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ నెల్లూరు జిల్లా కార్యదర్శిసాగర్ తదితరులు మాట్లాడారు. సమావేశానికి సిపిఎం నెల్లూరు జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ సవరణ ద్వారా బిజెపి ప్రభుత్వం ప్రజలను చీల్చడానికి ఉద్దేశించిన తన హిందూత్వ ఎజెండాను ముందుకు తెస్తోందని అన్నారు.వక్స్ ఆస్తుల నిర్వహణ నుండి ముస్లిమేతరులను నిషేధించాలని ఇస్లామిక్ ఆదేశాలు వున్నప్పటికీ సవరించిన చట్టం ముస్లిమేతరులను వక్స్ బోర్డుల్లో చేర్చిందన్నారు ఇదిమతాన్ని ఆచరించుకునేందుకు ముస్లింలకు గల రాజ్యాంగ హక్కుపై దాడి చేయడమేనన్నారు.మసీదులు తదితరాల నిర్మాణానికి అనేకమంది ముస్లిమేతరులు కూడా సేవలందించారన్నారు. సవరించిన చట్టం కింద ఇక ఈ సోదర భావం, సౌభ్రాతృత్వం ప్రదర్శించడం సాధ్యం కాదని అన్నారు.వక్స్ ఆస్తులను నిర్ధారించే అధికారాన్ని సర్వే కమిషనర్ నుండి ప్రభుత్వం నియమించిన రెవిన్యూ అధికారులకు బదిలీ చేయడం ద్వారా ఆరాధనా స్థలాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, వృత్తివిద్యా కేంద్రాలను స్వాధీనం చేసుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుందనిన్నారు. దీర్ఘకాల వినియోగం ద్వారా చారిత్రకంగా వక్స్ ఆస్తులుగా భావిస్తున్న వాటిని రిజిస్ట్రేషన్ చేయాలన్న కొత్త ఆదేశం వాటిని జప్తు చేయాలనే ప్రభుత్వ రహస్య ఎజెండాను బట్టబయలు చేస్తోందన్నారు. వక్స్ ట్రిబ్యునల్కు గల అధికారాలను రద్దు చేయడం ద్వారా వక్స్ బోర్డు తాను సేవలందించే కమ్యూనిటీకి దూరమైపోతుందని అన్నారు.ఈ సవరణల ద్వారా, ముస్లింల హక్కులను రద్దు చేయాలన్న తన ఎజెండాను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. పౌరసత్వ సవరణ చట్టం ప్రత్యేక ఉద్దేశ్యాన్ని ఇది ప్రతిబింబిస్తోందన్నారు. లౌకికవాదులు, ప్రజాస్వామ్య భావజాలం కలిగిన పౌరులందరూ ఈ విచ్ఛిన్నకరమైన వక్స్ సవరణ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేసేందుకు ఒక్క తాటిపైకి కలిసిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ,సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల, ఉద్యోగ,ఉపాధ్యాయ,న్యాయవాదుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం : మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఒ వి నందన్,మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో పండగలా విపిఆర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మూలా పేట అలంకార్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వీఆర్సి సెంటర్లో మైనార్టీ నాయకులతో కలిసి స్థానికులకు అన్నదానం చేశారు. అనంతరం నర్తకి సెంటర్‌లో అన్నదాన కార్యక్రమం బాలాజీ నగర్ పూలే బొమ్మ సమీపంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినోద్ రెడ్డి.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారీ కేకు కట్ చేసి కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, సిద్దు సుబ్బారెడ్డి, శిరీష రెడ్డి, సునంద, కుసుమ, ఝాన్సీ, శ్రీకాంత్, ఫజల్, జాఫర్ ముజ్జు, ముజాఫర్, అంచెల సారథి, భార్గవ్, కనకేశ్వరరావు, హేమంత్, తిరుమల, సాయి, కుక్కా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిపాలెంలో పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర -గుడ్లూరు : మండలంలోని గుడ్లూరు2 సెక్టార్ లోనీ అమ్మవారిపాలెం గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులుకు, బాలింతలకు తల్లులకు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో తెలిపారు. ఆడ పిల్లలు చిన్న వయసులో వివాహం చేసుకోకూడదని 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదన్నారు. చేసుకుంటే బాల్య వివాహాల కింద వస్తుందని, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అమ్మవారిపాలెం గ్రామంలో పౌష్టికాహార లోపంతో ఉన్నటువంటి పిల్లలను ఎత్తు బరువు కొలిచి పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని గుర్తించిన పిల్లలకు పౌష్టికాహారం అందించాలని పౌష్టికాహార లోపంతో బాగా ఇబ్బంది పడే పిల్లలను హాస్పిటలకు తీసుకువెళ్లి వైద్యం సలహాలతో మందులు వాడాలని పౌష్టికాహారం తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కామేశ్వరి,అంగన్వాడి కార్యకర్తలు,డేగ శాంత కుమారి, పాపను పోయిన మాధవి,జనిగర్ల స్రవంతి.,తాటిపర్తి శాంతమ్మ, గర్భవతులు, తల్లులు,బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.8,77,549

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తుల ద్వారావివిధ రూపాలలో దేవస్థానంనకు వచ్చిన ఆదాయం రూ.8,77,549వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారి. కె. వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,4,700లు, కుంకుమార్చన ద్వారా రూ16,960లు , తల నీలాల ద్వారా రూ 45,250 లు,వాహన పూజలద్వారా రూ.3,120 , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,20,500లు, స్థల పురాణం ద్వారా రూ.560 లు,రూముఅద్దెలు ద్వారా రూ.31,490 కవర్లు ద్వారా రూ.5,600,లడ్డూ ప్రసాదం ద్వారా రూ,2,03,545లు,అన్న ప్రసాదముద్వారా రూ.2,46,864రూపాయలు, వివాహాల ద్వారా వచ్చిన ఆదాయం.4,000లు,మొత్తం రూ.8,77,549ఆదాయం కె.వి.సాగర్ బాబు తెలిపారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

రక్తదానం శిబిరం జరిగింది.ఎంపీ వేమిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా యువతే కాదు.. నేతలు కూడా రక్తదానం చేసేందుకు క్యూ కట్టారు. టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, వీరేంద్ర నాయుడు, గుడి హరిరెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడుతో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి స్వయంగా రక్తదాన శిబిరంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినవారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. సాధారణంగా ఎండాకాలంలో బ్లడ్ క్యాంపులు నిర్వహించడం తక్కువ. అలాంటి నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా నిర్వహించిన బ్లడ్ క్యాంపుకు భారీగా యువత నేతలు తరలివచ్చారు. అందుకు తగ్గట్టుగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూర్చారు. మెడికల్ క్యాంపు, డాక్టర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచారు.ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుని పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

వెల్లువెత్తిన ప్రజా చైతన్యం:ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజా చైతన్యం వెల్లువెత్తింది. ఆయన జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారన్న సమాచారం తెలియడంతో అనేక ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చారు. వేలాదిమంది కన్వెన్షన్ సెంటర్‌కు తరలిరావడంతో జాతరను తలపించింది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. వేమిరెడ్డి లాంటి వ్యక్తి జిల్లాలో ఉండటం అదృష్టమని, అలాంటి వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని, ఆయన సేవలు మరింత కాలం కొనసాగాలని వారు ఆకాంక్షించారు.ఇంత భారీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలను అందించిన ప్రతి ఒక్కరికీ విపిఆర్ అభిమానులు, నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వేమిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కేతన్ రెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడమే కాక వేలాది మంది బడుగు బలహీన వర్గాల వారికి అన్నదానం చెప్పు కార్యక్రమం చేపట్టారు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఆత్మకూరు ఎమ్మెల్యే మంత్రి రాం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరులో అన్నదాన కార్యక్రమాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేమిరెడ్డి పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు అలాగే నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 200 కార్లలో నెల్లూరు నుండి తిరుపతికి వెళ్లి తిరుపతిలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులను వారు ఘనంగా సత్కరించి భారీ ఎత్తున కేక్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

సాగర తీరంలో విన్నూత్నంగా విపిఆర్ జన్మదిన వేడుకలు: తెలుగుదేశం పార్టీ యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం మైపాడు సాగర తీరంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మైపాడు సముద్ర తీరం హ్యాపీ బర్త్ డే విపిఆర్ సార్ అన్న నినాదాలతో ప్రతిధ్వనించింది. మత్స్యకారులు సాగర కెరటాల మధ్య హ్యాపీ బర్త్ సార్ అంటూ పడవల పై నినాదాలు చేస్తూ తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని మనసున్న మాహారాజుగా కీర్తించారు.

అభివృద్ధి ప్రధాతకు వినూత్న రీతిలో జన్మదిన శుభాకాంక్షలు

మైపాడు బీచ్ లో 10 అడుగుల ఎత్తున విపిఆర్ భారీ సైకత శిల్పం -నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినోత్సవం సముద్రాన్ని సైతం ఉర్రూతలూగించింది. ఆయన అభిమానులు ప్రత్యేక సైకత శిల్పం రూపొందించి వినూత్నరీతిలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకంగా రూపొందించిన పది అడుగుల ఎత్తైన సైకత శిల్పం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సరికొత్త శిల్పంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చిత్రంతోపాటుఆయన పేద ప్రజల కోసం చేసిన సేవా కార్యక్రమాల చిత్రాలను అందులో ప్రతిబింబించారు. విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, దివ్యాంగులకు ట్రై సైకిల్స్, విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల చిత్రాలను ప్రత్యేకంగా పొందుపరిచారు. కావలి నెల్లూరు కోవూరు ఆత్మకూరు ఉదయగిరి కందుకూరు తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : నెల్లూరు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని నెల్లూరు నుండి తిరుపతికి భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా వెళ్లి తిరుపతిలోని తాజ్ హెూటల్‌లో ఉన్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కలిసి భారీ గజమాలతో సత్కరించి, కేకు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్ తోపాటు తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు కలికి శ్రీధర్ రెడ్డి, నిశ్చల్ కుమార్ రెడ్డి , డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వచ్చిన తర్వాత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ సుజాత అశోక్, అస్మమైనుద్దీన్, గోగుల నాగరాజు నాయకులు వడ్లమూడి చంద్ర, అల్లంపాటి జనార్దన్ రెడ్డి మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

1000 రోజుల సంరక్షణపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ సునంద పర్యేక్షణలో శనివారం గోనుపల్లి సేక్టార్ పరిధిలోని గోనుపల్లి అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ అధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు, గర్భవతులకు,బాలింతలకు బిడ్డ పుట్టినప్పటి నుండి 1000రోజుల సంరక్షణ పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ ఆంధ్ర కార్యక్రం నిర్వహించామని సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ తెలిపారు. మండలంలోని వెపినాపి సేక్టర్ పరిధిలోని నెల్లెపల్లి సచివాలయం పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ సౌజన్య పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, కిశోరి బాలికలు పాల్గొన్నారు.

జడ్పీలో విజయవంతంగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-నెల్లూరు (కలెక్టరేట్) : ప్రతి నెల మూడవ శనివారం కార్య క్రమంలో భాగంగా జిల్లా పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో ఉద యం 10:30 నిమిషాలకు జడ్పీ సీఈవో విద్యారమ, ఆర్ డబ్ల్యూ యస్ యస్ ఈ బి. వెంకటరమణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరంతోపాటు చుట్టు పక్క ప్రాంతంలో లభ్యమయ్యే ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలైన టీవీ ఫ్రిడ్జ్ కంప్యూటర్ ల్యాప్టాప్ చార్జర్ సెల్ ఫోను ప్రింటర్లు కూలర్లు వాటర్ హీటర్లు బల్బులు స్కానర్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పర్యావరణ హితముగా శాస్త్రీయ పద్ధతులు నిర్వీర్యం చేయనున్నారు ఈ కార్యక్రమంలో లక్కాకుల పెంచలయ్య వి కొండయ్య ఎన్వి రవికుమార్, యస్. కె. ముజీబ్,కే భీమ్ రెడ్డి జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం : శాసనసభ్యులు ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని 15వ వార్డులో శనివారం ఉదయం అజ్మల్ హుస్సేన్ హాస్పిటల్ ఏరియాలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ముందుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ వాహనాన్ని సబ్ కలెక్టర్ తో కలసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు..ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. స్థానికులకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ రోడ్లపై ఉన్న చెత్తను పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే శుభ్రం చేసి మొక్కను నాటారు... ఈ కార్యక్రమంలో కమిషనర్ కె అనూష మున్సిపల్ డి ఈ గణపతి, కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షుడు షేక్ ఖలీల్, సలాం, భాష, గౌస్, రసూల్, సుభాని చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీనివాసరావు, రావి వెంకటేశ్వర్లు, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు కొత్తూరు వెంకట సుధాకర్, మహర్షి శీను, ముచ్చెర్ల ఉమామహేశ్వరరావు, కల్లూరి శైలజ మరియు ఇతర ముఖ్య నాయకులు మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు చక్రపాణికి అభినందనలు

విశాలాంధ్ర-కావలి : లోక్ అదాలత్ మెంబర్ మాలకొండ రెడ్డి సీనియర్ న్యాయవాది ఏకగ్రీవంగా కావలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా చక్రపాణికి బార్ అసోసియేషన్ చాంబర్లో అభినందనలుతో సత్కరించిన లోక్ అదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ న్యాయ వాద వృత్తిలో న్యాయ సేవలు అందిస్తున్న చక్రపాణి న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని మాలకొండ రెడ్డి కోరారు. ప్రజలకు న్యాయ సేవలు అందిస్తూ వృత్తిలో రాణిస్తున్న చక్రపాణి జీవితంలో ఎదగాలని కోరినారు ఈ కార్యక్రమంలో జయంపు కనకయ్య మధు తదితరులు కలిసి చక్రపాణిని బార్ అసోసియేషన్ ఛాంబర్లో వాళ్లు సత్కరించారు.

గిరిజన కాలనీల్లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-కావలి : సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు రెండు రోజుల పాటు బుడంగుంట గిరిజన కాలనీ, పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, అంగన్వాడీ టీచర్లు శారద, మెర్సీ, సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులు స్వాతి,శివానీ, ప్రణవి, సిందు, మైష, చాందినీ వరలక్ష్మిలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్త విద్యార్థినిలు మాట్లాడుతూ చిన్న వయసులోనే పిల్లలకు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అని, బాల్య వివాహాలు చేసే వారిని,చేసుకునే వారిని,బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై ప్రభుత్వం చట్టరీత్యా శిక్ష పడేలా చేస్తుందని చెప్పారు. తాము చదువుకుంటూ ఉన్నామని మీ పిల్లలను కూడా చదివించమని తెలిపారు. చదువే మంచి భవిష్యత్తును ఇస్తుందని,ఏది మంచో ఏది చెడో తెలియజేస్తుందని తెలిపారు. చిన్నవయసులోనే బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక రకాలైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. చిన్న వయసులోనే గర్భం దాల్చిన పిల్లలు కాన్పు సమయంలో కాన్పులు కాక తల్లి బిడ్డకు ప్రాణ గండం ఉంటుంది అని తెలిపారు.దయచేసి చిన్న వయసులోనే పిల్లలకు బాల్య వివాహాలు చేయవద్దని చెప్పారు. అందరూ మారకపోయినా మీలో ఒక్కరు మారినా సంతోషిస్తామని తెలిపారు.అంగన్వాడీ టీచర్ శారద మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థినిలు చిన్న వయసులోనే సమాజం పట్ల బాధ్యత వహిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లల్ని సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతున్న సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్రను అభినందించారు.

పొంచి ఉన్న ప్రమాదం..చలనం లేని ఆర్ అండ్ బి

విశాలాంధ్ర- వరికుంట పాడు : నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే జాతీయ రహదారిపై తిమ్మారెడ్డిపల్లి వద్ద (భోగ్యం వారి పల్లి) బ్రిడ్జి ఒక వైపు దారుణంగా డామేజ్ అయ్యింది. ఎంతో కాలం నుంచి మరమ్మతులకు నోచుకోక మరమ్మత్తులు చేసే వారి కొరకు ఎదురు చూస్తూ ఉన్నది. సంబంధిత అధికారులు జాతీయ రహదారిపై చూస్తూనే ప్రయాణం చేస్తూ ఉంటారు కానీ మరమ్మత్తులు చేయడానికి ముందుకు రాకపోవడం శోచనీయం అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-వరికుంటపాడు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని వరికుంట పాడు సబ్ ఇన్స్పెక్టర్ ఎం రఘునాథ్ ఆధ్వర్యంలో మండల కేంద్రం వరికుంటపాడులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేసి, మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక ప్రజలు, సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు.

బోగోలులో "యేసుకొరకుపరుగు"

విశాలాంధ్ర- బిట్ర గుంట : ఆరాధన టీవీ ఛానల్ సౌజ న్యంతో దేశవ్యాప్తంగా జరుగుతున్న"రన్ ఫర్ జీసస్" కార్య క్రమాన్నిఈస్టర్ పండుగకు ముందు రోజు శనివారం బోగోలు మండల పాస్టర్స్ ఫెలోషిప్ అన్ని క్రైస్తవ సంఘాల పెద్దలు,సేవకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. విశ్వనాథరావుపేట పెట్రోల్ బంక్ దగ్గరనుండిబోగోలుఅంబేద్కర్ బొమ్మ వరకుబారీర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోగోలు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.డా.జి.శాంసన్ బాబు, కార్యదర్శి సిహెచ్ నాగరాజు, రవికుమార్,రమేష్, అబ్రహం,స్టీ ఫన్,జీవన్ కుమార్, రెవ.డా.జి ఐజయ్య,ఎబినేజరు,అద్భుత కుమార్,డేవిడ్ పాల్,సుధీర్, ఫిలిప్,అనిల్ జోషి.. సంఘాలసేవకులు పాల్గొన్నారు.

వైద్యశాలలో అగ్నిమాపక కార్యక్రమాలపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బందికి అగ్నిమా పక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు.అలాగే అక్కడ చికిత్స నిమిత్తం ఉన్న ప్రజలకు కూడా కార్యక్రమంలో భాగము చేయడమైనది పిదప అందరికీ కరపత్రికలు,గోడ పత్రిక లను పంచారు. విమోచన,ఆర్చిత క్లినిక్‌లో కూడా సిబ్బందికి అగ్నిమాపక నివారణ నిమిత్తం సూచనలు చేశారు. తదనంతరం కరపత్రికలు పంచుతూ కార్యక్రమం నిర్వహించడం అయిన దని అగ్నిమాపక అధికారి వి.కుప్పయ్య తెలిపారు.

రాష్ట్ర సమావేశంలో ఉదయగిరి బీసీసెల్ అధ్యక్షులు మానం

విశాలాంధ్ర-వరికుంటపాడు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ ఆదేశాలతో తాడేపల్లిలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సమావేశాలకు వరికుంటపాడు మండలం తొడుగుపల్లి గ్రామానికి చెందిన ఉదయగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు మానం మస్తానయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, సజ్జల రామకృష్ణారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మానం మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పూర్తిస్థాయిలో ప్రజలకు దగ్గర అవ్వాలని వైసీపీ అధిష్టానం సూచించినట్లు ఆయన తెలిపారు.

రైతులకు అండగా వరికుంటపాడు కెనరా బ్యాంక్ సేవలు

విశాలాంధ్ర -వరికుంటపాడు : మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ మండల పరిధిలోని రైతులకు అమూల్యమైన సేవలు అందిస్తుందని పలువురు రైతులు, వినియోగదారులు తెలిపారు. ముఖ్యంగా రైతులకు క్రాఫ్‌లోన్లు, గోల్డ్ లోన్లు వివిధ రకాల లోన్లు అందిస్తూ, అంతే స్థాయిలో రికవరీలు చేస్తూ ఖాతాదారులకు, బ్యాంక్ అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందిస్తుందని అధికారులను సిబ్బందిని అభినందిస్తున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : సూపర్వైజర్ సునీత

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: చిన్నారులు, బాలింతలు గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని అంగన్వాడీ సూపర్వైజర్ సునీత అన్నారు. శనివారం వలేటి వారిపాలెం మండలంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు సూపర్వైజర్ సునీత అధ్యక్షతన బడేవారిపాలెం గ్రామంలో పౌష్టికాహర పక్షోత్సవాలు నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో ఈ మంత్ థీమ్ అయినటువంటి స్వచ్ఛతపై, ఎల క్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడం పై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం.మాల కొండయ్య, ఏఎన్ ఎం.లావణ్య, సూపెర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు రమ, రాధ, మనోహర, భారతి ఆశలు పాల్గొన్నారు.

పెంచలకోన క్షేత్రంలో శ్రీయ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ వైభోగం

విశాలాంధ్ర- రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో స్వయం భువుగా వెలసి భక్తుల ఆరాధ్య దై వం గా వెలుగొందుతున్న శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామికి శనివారం సందర్భంగా ఉదయం గం.4 స్వామికి అభిషేకం, గం. 10.30.కి వార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం.5.30లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రధీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, మంచినీరు సరఫరా,అన్నదానం మొదలగు కార్యక్రమాలు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో సిబ్బందిచే నిర్వహించారు.

జేఈఈ మెయిన్స్ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకులతో అదరగొట్టిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు.అత్యుత్తమంగా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విద్యార్థులు కాటా వేణుగోపాల్ -(96)పొన్నగంటి యశ్వంత్ (312) షేక్ జబీర్ సుల్తాన్- (2946). ఏ విష్ణు ప్రియ -(3370) పి.అశోక్ (5597) బొమ్మిశెట్టి హర్షిత -(11142) ఏ.పార్థు (14542)అంతేకాకుండా వంద మందికి పైగా జేఈఈ అడ్వాన్సుకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం ఆ విద్యార్థులను, యాజమాన్య సిబ్బందిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,కళాశాల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మారణాయుధాలతో తిరిగే వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ముత్తుకూరు : మారణాయుధాలతో తిరిగే వారిపై తక్షణం చర్యలు చేపట్టాలని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు టి.పి గూడూరు పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో గంజాయి వనాలను పెంచి యువతనీ, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలను చేసింది వైసిపి ప్రభుత్వం అని తెలిపారు.నేడు ఎక్కడైతే యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజంలో విద్రోహ శక్తులుగా తయారవుతున్నారో వాళ్ళందరి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా గ్రామాలలో తిరిగే విధంగా చర్యలుచేపట్టాలని కోరుతున్నామన్నారు.నేడు కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు కలిసి తోటపల్లి గూడూరు మండల పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేశారు.ఎవరైనా సరే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన మారణాయుధాలతో తిరిగిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి తరపున విన్నవించుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ ఏఎంసి.డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, తోటపల్లి గూడూరు మండల అధ్యక్షుడు అంకెం సందీప్, రాయపు పవన్, నాసిన గణేష్ ,రాకేష్, అన్నం నవీన్, నాసిన హరీష్, శివయ్య, మహమ్మద్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు జితేంద్ర, మన్యం మధుసూదన్, బాబు,రమేష్, వెంకటేష్, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులోని గుడ్ షెప్పర్డ్ ఇంగ్లీష్ మిడియం హై స్కూల్ లో శనివారం రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రతినెలా మూడో శనివారం చెయు కార్యక్రమంలో భాగంగా గుడ్ షెపర్డ్ హైస్కూల్ ప్రాంగణంలో చుట్టుప్రక్కల పరిశుభ్రం చేస్తూ, విద్యార్థులతో కలసి చేయిస్తున్న ఉపాధ్యాయిని, రాపూరు మేజర్ పంచాయతీ 7వ వార్డ్‌సభ్యురాలు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటీస్ యునైటేడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ ఆరీఫా తెలియజేశారు.

లోకం మెచ్చిన నాయకుడు చంద్రబాబు

విశాలాంధ్ర -మనుబోలు: చల్లని తల్లి అమ్మన్నమ్మ ముద్దుల తనయుడు తీయని మనసున్న ఖర్జూరం నాయుడు రత్నాలబిడ్డ 1950 ఏప్రిల్ 20న నారా వారి వంశంలో పుట్టిన పులిబిడ్డ వీరాధి వీరుడు విజయాల ధీరుడు తెలుగు ప్రజల అభివృద్ధికి అలుపెరిగిన నాయకుడు రాజకీయంగా ఆర్థికంగా ముందుచూపుతో ఆలోచనగల పరిజ్ఞానవంతుడు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం పుట్టిన మన ఇంటి పెద్ద బిడ్డ ముఖ్య మంత్రి నారా. చంద్రబాబు తాతయ్యకి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాను . ప్రపంచంలో చాటిన తెలుగు జాతిని, తెలుగు దేశాన్ని అగ్గి రవ్వలై కదులుతున్న కార్యకర్తలకు వెన్ను ధన్ను అండ దండ మన చంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు. చిన్నచిన్న గ్రామాల్లో చదువుకున్న యువతకు దేశ విదేశాలల్లో లక్షలాది మందికి సాఫ్ట్వేర్లుగా వెలుగులు నింపుతున్న చరిత్ర సృష్టి కర్త మా చంద్రబాబు తాతయ్యకు జన్మదిన శుభాకాంక్షలు నీతిలేని నల్లని రాజకీయ మబ్బులను కోటి సూర్య కాంతుల ప్రభావంతో చీల్చుకుంటూ ముందుకొచ్చి మచ్చ లేని చంద్రుడు మా చంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు. ప్రపంచంలోనే రాజాధాని లేని

మన రాష్ట్రాన్ని తన బాధ్యతగా స్వీకరించి మన బంగారు భవితకు అమరావతి రాజధానికి పోలవరం ప్రాజెక్టుకు బాటలు వేస్తూన్న అపర భగీరథుడు మా చంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు.సంక్షేమ బాట సారిగా అడుగు అడుగునా ప్రతి షాపులను ప్రతి ఇంటికని ఆ ఇంటి పేదరికాన్ని గమనిస్తూ తక్షణమే వారికి చేయుచున్నటువంటి అబివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమన్ని ముందుకు నడిపిస్తున్న చంద్రన్నకు మా జన్మదిన శుభాకాంక్షలు.లోకం మెచ్చిన నాయకుడు ఓటమైనా.... గెలుపైనా...మనలోనే ఉండే నీతిపరుడు మా చంద్రన్నకు జన్మదిన శుభాకాంక్షలు. నందమూరి వారి ఇంటి అల్లుడుగా భువనేశ్వరమ్మకు తోడుగా, లోకేష్ అన్నకు తండ్రిగా టీడీపీ కార్యకర్తల గుండెల్లో కొలువైన దేవుడు చంద్రబాబు అన్నారు.

చెత్త తయారీ కేంద్రం పరిశీలన

(విశాలాంధ్ర ఎఫెక్ట్)

విశాలాంధ్ర-కలువాయి : శనివారం విశాలాంధ్ర జాతీయ దినపత్రిక లో ఆక్రణకు గురవుతున్న తయారీ కేంద్రం అనే వార్త ప్రచురితం అవడంతో ఈఓఆర్ డి జీవీ రమేష్ బాబు, పంచాయతీ సెక్రెటరీ సుధాకర్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు చెత్త తయారీ కేంద్రం వద్దకు వెళ్లి పరిశీలించారు, ఈఓ పిఆర్‌టి మాట్లాడుతూ పంచాయతీకి చెందిన స్థలాలను, ఆస్తులను ఎవరు ఆక్రమించిన ఉపేక్షించేది లేదని అటు వారిపై చట్టపర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గౌతు లచ్చన్నకు ఘన నివాళులు

విశాలాంధ్ర-కావలి : ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణం మాగుంట పార్వతమ్మ రోడ్డుపై గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, పట్టణ మహిళ అధ్యక్షురాలు అర్షియా బేగం, నాయుడు రాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో సత్తా చాటిన కలువాయి విద్యార్థి

విశాలాంధ్ర-కలువాయి : శుక్రవారం రాత్రి విడుదలైన జే ఈ ఈ ఫలితాల్లోకలువాయి విద్యార్థి చల్ల కార్తీక్ రెడ్డి 969 మార్కులు సాధించారు ఈ విద్యార్థి నెల్లూరు నారాయణ కాలేజీలో ఇంటర్ చదివారు, విద్యార్థి తల్లిదండ్రులు చల్ల మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస కుమారిలు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు, వీరిని బంధుమిత్రులు అభినందించారు.

జె.బి డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-కావలి : జవహర్ డిగ్రీ భారతి కళా శాలలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల ప్రకా రం ప్రతి నెలా మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (థీమ్: ఈ-చెక్) కార్యక్రమంలో భాగంగా ఉదయం కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యా ర్థినీ విద్యార్థులు సమావేశమై స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువుల అపరిమిత వినియోగం వల్ల కలిగే అనర్థాలకు సంబంధించిన నినాదాలు చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. సుబ్రహ్మణ్యం నాయుడు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన గృహంలో, పరిసరాలలో నిరుప యోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువుల వలన కలిగే అనర్థాల గురించి వివరిం చారు. పనికిరాని ట్యూబ్ లైట్లు, ఉపయోగంలో లేని కంప్యూటర్ మరియు వాటిలోని విడి భాగాలను రీ యూజ్ చేయాలని, రీ యూజ్ చేయుటకు కుదరని ఎలక్ట్రానిక్ వ్యర్థాల భాగాలను, వస్తువులను శాస్త్రీయంగా విచ్ఛిన్నం చేయాలని వివరించారు. అపరిమిత ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం ఎన్నో అనర్థాలకు మూలమని తెలియచేసారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులలో వినియోగిస్తున్న లెడ్, బేరియం మొ.రసాయనాల వలన పర్యావరణం కలుషితం అవుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్.మాల్యాద్రి, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆయుబ్ అహ్మద్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి జవహర్ భారతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి. సుధాకర్ రెడ్డి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

కావలి రూరల్ పోలీస్‌లచే స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర ప్రోగ్రామ్

విశాలాంధ్ర-కావలి : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం కావలి రూరల్ ఇన్స్పెక్టర్ అయిన రాజేశ్వర రావు బాలకృష్ణయ్య, తిరుమలరెడ్డి, బాజీబాబుతో కలసి వారి సిబ్బందితో పాటు, కొత్తపల్లి గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు, టీచర్లుతో కలిసి టీచర్స్ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు.

రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-కావలి : రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వామపక్ష పార్టీలు కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వామపక్ష నాయకులు సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పిడిఎస్ రాష్ట్ర మాజీ నాయకులు కరవధి భాస్కర్, సిపిఐ ఎంఎల్ నాయకులు యల్లక్ష్మారెడ్డి, ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి గోసాల రవికాంత్, తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. వక్ఫ్ బోర్డును నిర్వీర్యం చేయడానికి, ముస్లిం ఆస్తులను బడా కార్పొరేట్ సంస్థలకు ధారాదతం చేయడానికి వక్ఫ్బోర్డు సవరణ చట్టం తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా చట్టంలో వక్ఫ్ బోర్డు లో ముస్లిమేతరలను నియమించడం వారి భూములకు రక్షణ లేకుండా చేయడమేనని అన్నారు. అంతేకాక వారి ఆస్తులను దూరక్రమణ చేయడం ఈ చట్టం యొక్క ఉదేశ్యం అని అన్నారు. దశాబ్దాల క్రితం ముస్లింలు ఇచ్చిన భూములు, ఆస్తులు కు ఇప్పుడు డాక్యూమెంట్స్ అడగడం అసమంజసం. ఇతర ధార్మిక సంస్థల లో ఇతర మతాల వారి కి ప్రవేశం లేనప్పుడు ముస్లిం బోర్డుల్లో మాత్రం ఇతర మతస్తులు ను ఎందుకు చేర్చాలని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం కు మద్దతుగా చంద్రబాబు ఓటు వేసి ముస్లిం ల గొంతు కోసాడని అన్నారు. ఈ చట్టం రద్దు కోసం రాష్ట్రం లోను, దేశంలోనూ పెద్ద ఆందోళన చేస్తుంటే చంద్రబాబు ప్రభుత్వం వక్ఫ్ భూములను 99 ఏళ్లకు లీజుకు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఇప్పటికైనా ముస్లింలు పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ సవరణ చట్టం రద్దు అయ్యేంత వరకు వామపక్షాలు పోరాడుతాయని అన్నారు. ఈ పోరాటానికి ముస్లింలు, ప్రజాస్వామిక వాదులు, మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాగరాజు, దర్గా బాబు, బోసు, ఎల్. శ్యామల, కృష్ణా మోహన్, బి. కృష్ణయ్య, నర్సింహులు తదితరులు ఉన్నారు.